# జనరల్ స్టడీస్: ఇండియన్ ఎకానమీ

1. 'ది ఇండస్ట్రియల్ ఎవల్యూషన్ ఇన్ ఇండియా' గ్రంథకర్త ఎవరు?
1) జవహర్‌లాల్ నెహ్రూ
2) డి.ఆర్. గాడ్గిల్ 3) మహాత్మా గాంధీ
4) బిపిన్ చంద్ర

2. కింది వాటిలో బ్రిటిషర్ల పాలనా కాలంలో భారతదేశం నుంచి ఇంగ్లండ్‌కు ఎగుమతి చేసిన ఉత్పత్తులేవి?
1) జౌళి 2) గోధుమలు
3) పత్తి 4) పైవన్నీ

3. బ్రిటిషర్ల పాలనా కాలంలో భారతదేశంలో పారిశ్రామికాభివృద్ధి తక్కువగా ఉండటానికి కారణం?
1) వ్యవస్థాపన సామర్థ్యం లోపించడం
2) మూలధన కొరత
3) ప్రభుత్వ మద్దతు లేకపోవడం
4) పైవన్నీ

4. బ్రిటిషర్ల పాలనా కాలంలో భారతీయ పరిశ్రమల విస్తరణకు విత్త సదుపాయాల కొరత కారణమని పేర్కొన్నది?
1) ఫిస్కల్ కమిషన్
2) 1918 పారిశ్రామిక కమిషన్
3) దాదాభాయ్ నౌరోజీ
4) సెన్సస్ కమిషన్

5. భారతదేశంలో స్వదేశీ ఉద్యమం ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
1) 1901 2) 1903
3) 1905 4) 1906

6. బ్రిటిషర్ల పాలనా కాలంలో భారత్‌లో రబ్బరు తోటల పెంపకం ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
1) 1902 2) 1915
3) 1923 4) 1925

7. భారతదేశంలోని మొత్తం 315 మిలియన్ల జనాభాలో 208 మిలియన్ల మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని ఎవరి నివేదికలో పేర్కొన్నారు?
1) డి.ఆర్. గాడ్గిల్ 2) అశోక్ రుద్ర
3) మాంటెగ్ – ఛెమ్స్‌ఫర్డ్
4) లార్డ్ రిప్పన్

8. 1921 జనాభా గణాంకాల ప్రకారం దేశంలో ఎంత శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు?
1) 61% 2) 66%
3) 72% 4) 73%

9. 1921లో దేశంలో తొలిసారిగా కమతాల ఏకీకరణను సహకార సంఘాల ద్వారా ఎక్కడ ప్రారంభించారు?
1) కోల్‌కతా 2) పంజాబ్
3) హైదరాబాద్ రాష్ట్రం
4) ఉత్తరప్రదేశ్

10. 1853లో బొంబాయి–థానే మధ్య మొదటి ప్రయాణికుల రైలును ఎంత దూరం నడిపారు?
1) 34 కి.మీ. 2) 42 కి.మీ.
3) 45 కి.మీ. 4) 54 కి.మీ.

11. భారత సంపద ఇంగ్లండ్‌కు ప్రవహించిందని భావిస్తూ ప్రవాహ సిద్ధాంతాన్ని ఎవరు ప్రతిపాదించారు?
1) జవహర్‌లాల్ నెహ్రూ
2) మహాత్మా గాంధీ
3) దాదాభాయ్ నౌరోజీ
4) వి.కె.ఆర్.వి. రావ్

12. బ్రిటిషర్ల పాలనా కాలంలో భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో కింద పేర్కొన్న ఏ వర్గం ఉండేది?
1) గ్రామాధికారులు
2) రైతులు 3) గ్రామీణ చేతివృత్తివారు
4) పైన పేర్కొన్న వారందరూ

13. బ్రిటిషర్ల పాలనా కాలంలో దేశవ్యాప్తంగా విస్తరించిన ప్రధాన పరిశ్రమ ఏది?
1) చేనేత పరిశ్రమ
2) మూలధన పరిశ్రమలు
3) చేతివృత్తులు 4) పైవేవీకావు

14. 'శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతి'ని ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?
1) 1791 2) 1792
3) 1793 4) 1794

15. ఫిండ్లే షిరాస్ అభిప్రాయం ప్రకారం.. 1929లో భారత్‌కు పెట్టుబడులుగా వచ్చిన మొత్తం ఎంత?
1) 400 మిలియన్ పౌండ్లు
2) 500 మిలియన్ పౌండ్లు
3) 600 మిలియన్ పౌండ్లు
4) 650 మిలియన్ పౌండ్లు

16. సేవలను కూడా కలుపుతూ 1875, 1895, 1902లో జాతీయాదాయ గణాంకాలను ఎవరు రూపొందించారు?
1) ఆట్కిన్సన్
2) దాదాభాయ్ నౌరోజీ
3) వి.కె.ఆర్.వి. రావ్
4) పి.జె. మార్షల్

17. దేశంలో మొదటి జనపనార మిల్లును 1855లో బెంగాల్‌లోని ఏ ప్రాంతంలో నెలకొల్పారు?
1) బరాకర్ 2) భద్రావతి
3) రిష్రా 4) మైసూర్

18. భారత్‌లో ఆధునిక పద్ధతుల ద్వారా కాగితం తయారీ ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
1) 1850 2) 1860
3) 1865 4) 1870

19. 1860లో దేశంలో తోళ్ల పరిశ్రమలకు సంబంధించిన మొదటి ప్రభుత్వ కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
1) కాన్పూర్ 2) లాహోర్
3) అలహాబాద్ 4) లక్నో

20. బ్రిటిష్ కంపెనీ 1756లో కింద పేర్కొన్న ఏ ప్రాంతంలో దివానీ అధికారం పొందింది?
1) ఒడిశా 2) బిహార్
3) బెంగాల్ 4) పైవన్నీ

21. 1939లో జాతీయ రుణాన్ని ఎంతగా అంచనా వేశారు?
1) 224 మిలియన్ పౌండ్లు
2) 351 మిలియన్ పౌండ్లు
3) 532 మిలియన్ పౌండ్లు
4) 651 మిలియన్ పౌండ్లు

22. బ్రిటిషర్ల పాలనా కాలంలో 1933లో విదేశీ పెట్టుబడుల్లో 38% స్టెర్లింగ్ రుణం ఉందని ఎవరు పేర్కొన్నారు?
1) ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్
2) బ్రిటిష్ అసోసియేటెడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్
3) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్
4) పైవన్నీ



## ఏపీపీఎస్సీ గ్రూప్-2 ప్రత్యేకం

23. బెంగాల్‌లో ఏ సంవత్సరంలో కరవు సంభవించింది?
1) 1941 2) 1942
3) 1943 4) 1947

24. 1936-37లో ఈస్ట్ ఇండియా కంపెనీ, బ్రిటిష్ ప్రభుత్వ భూమి శిస్తు వసూలు ఎంత?
1) రూ. 28,39,00,000
2) రూ. 26,22,00,000
3) 42,00,000 పౌండ్లు
4) 2,39,00,000 పౌండ్లు

25. 'పంజాబ్ భూ బదిలీ చట్టం' ఏ సంవత్సరంలో చేశారు?
1) 1878 2) 1901
3) 1905 4) 1917

26. 1860-70 మధ్యకాలంలో కింద పేర్కొన్న ఏ రంగాల్లో యూరప్ పరిశ్రమలను గమనించవచ్చు?
1) జనపనార 2) తేయాకు
3) కాఫీ 4) పైవన్నీ

27. ఉత్తర భారతదేశంలో 1859లో మొదటి ప్యాసింజర్ రైలును ఏ ప్రాంతాల మధ్య ప్రారంభించారు?
1) అలహాబాద్ – కాన్పూర్
2) కాన్పూర్ – భోపాల్
3) కాన్పూర్ – లక్నో
4) లక్నో – వారణాసి

28. ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికి సూచనల కోసం 1893లో ఏర్పాటు చేసిన కమిటీ ఏది?
1) పౌలర్ కమిటీ
2) పి.జె. మార్షల్ కమిటీ
3) హెర్షల్ కమిటీ 4) పైవేవీకావు

29. నౌరోజీ ప్రవాహ సిద్ధాంతాన్ని విశదీకరించినవారెవరు?
1) రమేష్ చంద్రదత్తు, గోవింద రణడే
2) నౌరోజీ, ఆట్కిన్సన్
3) పి.జె. మార్షల్, పౌలర్
4) హెర్షల్, మాంటెగ్ – ఛెమ్స్‌ఫర్డ్

30. బ్రిటిషర్లు భారతదేశంలో స్వేచ్ఛా వాణిజ్యాన్ని ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?
1) 1810 2) 1813
3) 1818 4) 1832

31. 1875లో బరాకర్ వద్ద దుక్క ఇనుము ఉత్పత్తిని ప్రారంభించిన కంపెనీ ఏది?
1) బెంగాల్ ఇనుము – ఉక్కు కంపెనీ
2) ఇండియా ఇనుము – ఉక్కు కంపెనీ
3) మైసూర్ ఇనుము – ఉక్కు కర్మాగారం
4) బెంగాల్ ఉక్కు కార్పొరేషన్

32. 'బ్రిటిషర్ల పాలనా కాలంలో రక్షణ విధానం ఉద్దేశం.. విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడం' అని ఎవరు పేర్కొన్నారు?
1) ఆల్ఫ్రెడ్ ఛెటర్టన్ 2) వారన్ హేస్టింగ్స్
3) లార్డ్ రిప్పన్ 4) కార్న్‌వాలీస్

33. 1872లో సెన్సస్ కమిషన్ గణాంకాల ప్రకారం.. వ్యవసాయ పనివారిలో వ్యవసాయ కూలీలు ఎంత శాతం?
1) 15% 2) 17%
3) 18% 4) 19%

34. 17వ శతాబ్దంలో భారత్‌లో తొలిసారిగా కాఫీని ఎవరు ప్రవేశపెట్టారు?
1) పోర్చుగీస్‌వారు
2) మూర్ వ్యాపారస్థులు
3) బర్మా వ్యాపారస్థులు
4) డచ్ వ్యాపారస్థులు

35. 'అఖిల భారత వ్యవసాయ బోర్డ్'ను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
1) 1905 2) 1908
3) 1912 4) 1917

36. బ్రిటిషర్ల పాలనా కాలంలో బెంగాల్ ప్రాంతం ఏ పరిశ్రమకు కేంద్రంగా ఉండేది?
1) జౌళి పరిశ్రమ 2) వస్త్ర పరిశ్రమ
3) చక్కెర పరిశ్రమ 4) సుగంధద్రవ్యాలు

37. 'వ్యవసాయం వృత్తిగా ఉన్న భారతీయుల్లో సగం మంది సగం సంవత్సరంలో సగం రోజులు సగం కడుపుకే తిండి లభ్యమై జీవించారు' అని ఎవరు పేర్కొన్నారు?
1) చార్లెస్ ఇలియట్
2) హెడ్రిక్ 3) పి.జె. మార్షల్
4) పైన పేర్కొన్నవారెవరూ కాదు

38. 1928లో వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వానికి సూచించిన కమిటీ ఏది?
1) ఫిస్కల్ కమిషన్
2) పారిశ్రామిక కమిషన్
3) రాయల్ కమిషన్ ఆఫ్ అగ్రికల్చర్
4) ఆల్ ఇండియా రూరల్ క్రెడిట్ సర్వే కమిటీ

39. 1931లో చెల్లించిన హోంఛార్జీల మొత్తం ఎంత?
1) రూ. 40 కోట్లు 2) రూ. 43 కోట్లు
3) రూ. 45 కోట్లు 4) రూ. 47 కోట్లు

40. బ్రిటిష్ పెట్టుబడిదారులు భారతదేశంలో రైల్వేలకు సంబంధించి ఎంత మొత్తం పెట్టుబడి పెట్టినట్లుగా అంచనా?
1) రూ. 220 కోట్లు
2) రూ. 290 కోట్లు
3) రూ. 320 కోట్లు
4) రూ. 350 కోట్లు

41. 'కన్సిడరేషన్స్ ఆన్ ఇండియా ఎఫైర్స్' (1772) గ్రంథకర్త ఎవరు?
1) విలియం బోల్ట్స్ 2) వెరెలెస్ట్
3) డల్హౌసి 4) థామస్ మన్రో

42. 1935-40 మధ్య కాలంలో భారత ఎగుమతుల్లో బ్రిటిష్ వాటా ఎంత?
1) 15% 2) 17.2%
3) 25.2% 4) 27.5%

43. బ్రిటిషర్లు బెంగాల్‌ను దోపిడీ చేసిన విధానాన్ని చరిత్రకారులు ఏ విధంగా వర్ణించారు?
1) సంపద తరలింపు
2) ప్రత్యక్ష దోపిడీ 3) పరోక్ష దోపిడీ
4) వ్యాపార దోపిడీ

44. అధిక మొత్తంలో వేలం పాట పాడినవారికి శిస్తు వసూలు చేసే అధికారాన్ని ఇచ్చిన వారెవరు?
1) వారన్ హేస్టింగ్స్
2) లార్డ్ రిప్పన్ 3) సర్ జాన్ షోర్
4) కార్న్‌వాలీస్

45. మహల్వారీ పద్ధతిని ఎవరు ప్రవేశపెట్టారు?
1) లార్డ్ డల్హౌసి
2) విలియం బెంటింక్
3) కార్న్‌వాలీస్ 4) థామస్ మన్రో

46. బ్రిటిషర్ల పాలనా కాలంలో వాస్తవిక వేతనాల్లో క్షీణత అధికంగా ఉందని ఎవరు పేర్కొన్నారు?
1) ఆట్కిన్సన్ 2) నౌరోజీ
3) ఫిండ్లే షిరాస్ 4) కె. ముఖర్జీ

47. 1891-1921 మధ్య కాలంలో కింది వాటిలో ఏ నగర జనాభాలో వృద్ధి కనిపించింది?
1) మద్రాసు 2) కలకత్తా
3) బొంబాయి 4) పైవన్నీ

48. 1911-21 మధ్య కాలంలో సగటు ఆయుః ప్రమాణం ఎంతగా అంచనా వేశారు?
1) 19.5 ఏళ్లు 2) 20.17 ఏళ్లు
3) 25.7 ఏళ్లు 4) 39.8 ఏళ్లు

49. పారిశ్రామిక విప్లవం మొదటగా ఏ దేశంలో ప్రారంభమైంది?
1) బ్రిటన్ 2) అమెరికా
3) ఫ్రాన్స్ 4) జర్మనీ

50. 'వలస ఆర్థిక వ్యవస్థ, ఆధునీకీకరణ' గ్రంథకర్త ఎవరు?
1) జవహర్‌లాల్ నెహ్రూ
2) భాటియా 3) బిపిన్ చంద్ర
4) నౌరోజీ

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 4 | 3) 4 | 4) 2 | 5) 3 |
| 6) 1 | 7) 3 | 8) 4 | 9) 2 | 10) 1 |
| 11) 3 | 12) 4 | 13) 1 | 14) 3 | 15) 2 |
| 16) 1 | 17) 3 | 18) 4 | 19) 1 | 20) 4 |
| 21) 3 | 22) 2 | 23) 3 | 24) 4 | 25) 2 |
| 26) 4 | 27) 1 | 28) 3 | 29) 1 | 30) 2 |
| 31) 1 | 32) 1 | 33) 3 | 34) 2 | 35) 1 |
| 36) 3 | 37) 1 | 38) 3 | 39) 2 | 40) 4 |
| 41) 1 | 42) 3 | 43) 2 | 44) 1 | 45) 2 |
| 46) 4 | 47) 4 | 48) 2 | 49) 1 | 50) 3 |